
# ప్రజల చూపు బీఆర్ఎస్ వైపు

**బీఆర్ఎస్ టేక్మాల్ మండలాధ్యక్షుడు భక్తుల వీరప్ప**



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

టేక్మాల్, నవంబర్ 13 : మండలంలోని ఎల్లుపేట గ్రామ పంచాయతీలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు భక్తుల వీరప్ప మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను లబ్ధిపొందని కుటుంబం లేదని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఆయన వెంట పార్టీ ప్రధాన కార్యదర్శి అవినాశ్,గ్రామ సర్పంచ్ సాయిలు,ఎంపీటీసీ సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్, జిల్లా వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఎంఏ సలీం, నాయకులు,రవి,శేఖర్ రెడ్డి, సర్దార్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**అండగా బీఆర్ఎస్..:** ప్రజలకు, కార్యకర్తలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మండలాధ్యక్షుడు భక్తుల వీరప్ప తెలిపారు. బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న బొల్లికుంట తండాకు చెందిన ముడావత్ రవి ఇటీవల మృతి చెందడంతో భార్య అమ్రికి రూ. 2 లక్షల బీమా చెక్కును అందజేశారు.

## సీ విజిల్ యాప్, 1950 టోల్‌ఫ్రీ నంబర్లను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఎన్నికల వ్యయపరిశీలకుడు సంజయ్ కుమార్**



రాంపూర్ వద్ద చెక్‌పోస్టును పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల వ్యయపరిశీలకుడు సంజయ్‌కుమార్

వెల్దుర్తి, నవంబర్ 13 : ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా ఎన్నికలు నిర్వహించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ఏర్పాటు చేసిన సీ విజిల్ యాప్, 1950 టోల్‌ఫ్రీ నంబర్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం కొల్చారం మండల పరిధిలోని రాంపూర్, మల్కాపూర్‌ల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

## కాల్వలో పడి వృద్ధుడు మృతి

నిజాంపేట, నవంబర్ 13 : మతిస్థిమితం లేని ఓ వృద్ధుడు కాల్వలో పడి మృతి చెందిన సంఘటన నిజాంపేటలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మం డలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన గడ్డల జ్యోతిరాజ్ (55) మతిస్థిమితం కోల్పోయాడు. నిజాంపేట గ్రామ శివారులోని శ్రీచక్రపౌల్ట్రీ వద్ద నిర్మాణం కొనసాగుతున్న నేషనల్ హైవే 765 డీజీ పక్కనే గల కాల్వలో ప్రమాదవశాత్తు పడి తల, కాళ్లకు తీవ్రగాయాలై మృతి చెందాడు. మృతుడి భార్య శోభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## నేడు రేగోడ్ మండలంలో ఇంటింటి ప్రచారం

రేగోడ్, నవంబర్ 13 : మండలంలోని కొత్వాల్ పల్లి, రేగోడ్, మర్పల్లి, కొండాపూర్, జగిర్యాలలో ఇంటింటి ప్రచారంలో అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ పాల్గొనున్నారని మండలాధ్యక్షుడు బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి రమేశ్ తెలిపారు. నాయకులు పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అర్థమయ్యేరీతిలో వివరించాలన్నారు.

# నగదు తిరిగి చెల్లించిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ

- మెదక్ జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా
- గ్రీవెన్‌సెల్‌కు 60 దరఖాస్తులు
- ఆధారాలు చూపినవారికి డబ్బులు తిరిగిచ్చిన అధికారులు



జిల్లా గ్రీవెన్స్ సెల్‌లో నగదుకు సంబంధించిన ఆధారాలు చూపుతున్న బాధితులు

మెదక్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ) : ఫ్లయింగ్ స్క్వాడ్ టీంల ద్వారా పట్టుబడిన నగదు రూ. 1,55,28, 940 నుంచి రూ.1,37,88,870 నగదు తిరిగి అప్పగించినట్లు సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. నవంబర్ 9వ తేదీ వరకు సాధారణ ఎన్నికలు 2023 నేపథ్యంలో మెదక్ జిల్లా పరిధిలోని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అక్టోబర్ 9వ తేదీ నుంచి నవంబర్ 13 వరకు (60) దరఖాస్తులు వచ్చాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంల ద్వారా రూ. 50 వేల కంటే ఎక్కువగా డబ్బులు ఉండి పట్టుబడి వచ్చిన దరఖాస్తుల విలువ రూ. 1,54,14,890 అందు లో నుంచి 51 దరఖాస్తులకు సంబంధించిన వ్యక్తులు తగిన ఆధారాలు చూపిన తర్వాత జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా పరిష్కరించిన తర్వాత సంబంధీకులకు రూ.1, 37,88,870 చెల్లించినట్లు తెలిపారు. మిగతా దరఖాస్తులు తగిన ఆధారాలతో సంబంధితులు ఇచ్చిన వెంటనే జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా పరిష్కరించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ మెదక్ జిల్లా అధికారులు డీఆర్డీవో శ్రీనివాస్ 9281484100, జి.రాకేశ్ జిల్లా అడిట్ అధికారి 9948213828, జిల్లా ట్రెజరీ అధికారి చిన్న సాయిలు 779934150, స్క్వాడ్ టీం ద్వారా ఎవరికైనా ఏదైనా సమస్య ఉత్పన్నమైతే అధికారులను సంప్రదించగలరని తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ కీలకం

**ఎస్పీ రోహిణి ప్రియదర్శిని**



సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, పోలీస్ అధికారులు

మెదక్ అర్బన్, నవంబర్ 13 : ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ చాలా కీలకమైనదని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో ఎన్నికల కోడ్ నుంచి ఇప్పటి వరకు నమోదైన ఎన్నికల కేసులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలలో ఎవరైనా సంఘవ్యతిరేక చర్యలకు పాల్పడితే చట్ట పరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. చట్టం ముందు అందరూ సమానమే అని ప్రత్యేక మినహాయింపులు ఎవరికీ ఉండవన్నారు. ఎన్నికల నియామావళి అమలులో ఉందని, భద్రతలకు విఘాతం కలిగించే లేదా ఎన్నికల ప్రవర్తన నియామావళి అతిక్రమించే వారిని గుర్తించి వెంటనే వారిపై కేసుల నమోదు చేయడంతో పాటు కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్, మెదక్ డీఎస్పీ ఫణీంద్ర, తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐలు, ఎస్సైలు, సిబ్బం ది పాల్గొన్నారు.

# మేమంతా కేసీఆర్ వైపే..

**సీఎం కేసీఆర్‌ను గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మానం చేసిన గ్రామస్తులు**



ఏకగ్రీవ తీర్మానం చేస్తున్న దమ్మక్కపల్లి గ్రామస్తులు

మనోహరాబాద్, నవంబర్ 13 : మేమంతా కేసీఆర్‌వైపే ఉంటామని, సీఎం కేసీఆర్‌ను మూడోసారి గెలిపించుకుంటామని తూప్రాన్ మండలం దమ్మక్కపల్లి గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసిన కేసీఆర్‌ను హాట్రిక్ సీఎంగా గెలిపించుకుంటామన్నారు. మండలాధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్, ఎంపీపీ పురం నవనీతరవి ముదిరాజ్, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, వైస్ ఎం పీపీ విఠల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి..

**ఎంపీపీ సిద్ధిరాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి**



ప్రచారం చేస్తున్న ఎంపీపీ సిద్ధిరాములు, మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి

నిజాంపేట, నవంబర్ 13 : ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టి, విజయవంతంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిను గెలిపిస్తాయని ఎంపీపీ సిద్ధిరాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం వీరు సంయుక్తంగా మండలంలోని నస్కల్‌లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపించాలని గ్రామస్తులను కోరుతూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్




WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.